విద్యాసంస్థల్లో బోనాల సంబురాలు

ఖమ్మం ఎడ్యుకేషన్: సందడి చేస్తున్న స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థులు, రఘునాథపాలెం: శివసత్తుల వేషధారణతో విద్యార్థులు, ఎర్రుపాలెం: నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 27 : ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం బోనాల వే డుకలను నిర్వహించారు. విద్యార్థులు బోనాలు నెత్తిన పెట్టుకుని పురవీధుల్లో ప్రదర్శనగా అమ్మవారి గుడివద్దకు చేరుకున్నారు. పోతురాజు వేషధారణలో అలరించారు. ఈ కర స్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో..

రఘునాథపాలెం, జూలై 27: మండల కేంద్రం రఘు నాథపాలెంలోని చెరువుమాదారం, దానవాయిగూడెనికి చెం దిన మహాత్మా జ్యోతీబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో ఆషాడమాసం బోనాల పండుగను నిర్వహించారు. విద్యార్థులు శివసత్తుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అమ్మవారికి బోనాలను సమర్పించే విధానం, పల్లెలో నిర్వహించే పండుగ వాతావరణం కళ్లకు కట్టినట్లుగా చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజలి, ఉపాధ్యాయులు యం.అనిత, హైమా, శిహర్ష, శ్రీక్రాంతి, అన్నపూర్ణ, నాగేశ్వరి, మహేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ అకాడమి ఆధ్వర్యంలో..

ఎర్రుపాలెం, జూలై 27: శ్రీవేంకటేశ్వర అకాడమిచే నడుస్తున్న ప్రజా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులచే శనివారం నిబోనాల సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు కోలాట నృత్యాలు, పోతురాజు వేషధారణలతో బాలికలు అమ్మవారు బోనాలతో రింగ్‌సెంటర్ భక్తాంజనేయస్వామి టెంపుల్, బొడ్డారాయిసెంటర్, గాంధీసెంటర్, శివాలయం మీదుగా బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతర ముత్యాలమ్మ ఆలయం వద్ద బోనాలు చెల్లించారు. గ్రామప్రజలు, విద్యావేత్తలు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌వీ అకాడమి చైర్మన్ శ్యాంప్రసాద్, కరస్పాండెంట్ యర్రబోయిన నాగేశ్వరరావు, హెడ్‌మాస్టర్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి

ముదిగొండ: కలాం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ముదిగొండ, జూలై 27: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని శనివారం నిర్వహించారు. ముదిగొండలోని హైస్కూల్ ఆవరణలోని కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం కలాం అహర్నిషలు శ్రమించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం: కళాశాలలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు

తిరుమలాయపాలెం, జూలై 27: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శనివారం అబ్దుల్ కలాం వర్ధంతిని జరిపారు. తొలుత కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు ఎన్ఎస్ఎస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ డీపీవో ఎన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం

తిరుమలాయపాలెం, జూలై 27: తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఖమ్మం జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో కొబ్బరి, బాదం, పనస ఇతర పండ్ల మొక్కలు, తిరుమలాయపాలెం పులిగుట్ట ప్రాంతంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బొల్లికొండ శ్రీనివాసరావు, గెల్ల శ్రీరామ్, విశ్వేశ్వరరావు, దుర్గమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

టీజీ ఎన్‌పీడీసీఎల్ స్టోర్ తనిఖీ

మామిళ్లగూడెం, జూలై 27: తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీ ఎన్‌పీడీసీఎల్) ఖమ్మం సర్కిల్‌లోని డిపార్ట్మెంటల్ స్టోర్‌ను శనివారం చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్టులు) రాజుహాన్ తనిఖీ చేశారు. ఎస్ఈ సురేందర్, డీఈటీ బాబు రావు, డీఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

మామిళ్లగూడెం, జూలై 27: కలెక్టరేట్ బయట బస్ షెల్టర్, లోపల ఇంకుడు గుంతల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

డీపీఆర్‌వో కార్యాలయం మార్పు

మామిళ్లగూడెం, జూలై 27: కలెక్టరేట్‌లోని జి-33లో ఉన్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఎఫ్-3లోకి శనివారం మారింది. ఈ శాఖ జిల్లా అధికారి ఎంఏ గౌస్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

సత్తుపల్లిటౌన్, జూలై 27 : సత్తుపల్లి పట్టణంలో జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి కిరణ్‌కుమార్ శనివారం సత్తుపల్లి ఎస్టీ బాలుర హాస్టల్, శ్రీమారుతి, బొమ్మరిల్లు, లవ్లీ రెస్టారెంట్లలో తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను పరిశీలించి అనుమానిత ఆహార పదార్థాల నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపుతున్నట్లు, ల్యాబరేటరీ పరీక్షల ఫలితాలను బట్టి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

హామీలు అమలు చేయాలి

కారేపల్లి, జూలై 27: ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతుందని, తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 1న తహసీల్దార్ కార్యాలయం ఎదుట, ఆగస్టు 8న కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించడం జరుగుతుందని, వీటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీ.ఝాన్సీ, సందీప్, ఎన్‌వీరాకేష్, తేజానాయక్, సత్తిరెడ్డి, నాగేశ్వరరావు, తాటి పాపారావు, సరోజిని, అనసూర్య, వేములపల్లి వీరయ్య, కొయ్యల శ్రీను, లఘుపతిరంగ పాల్గొన్నారు.

మధిరలో వైద్యశిబిరం

మధిర, జూలై 27: పట్టణంలోని బోడేపూడి భవన్‌లో హైదరాబాద్ యశోధ ఆస్పత్రి వైద్యులచే శనివారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని మున్సిపల్ వైస్ పర్సన్ మొండితోక లత, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. గుండెకు సంబంధించి వైద్యులచే ఈసీజీ, 2డీ ఈకో, స్త్రీ వైద్య నిపుణులతో వైద్యపరీక్షలు నిర్వహించారు.

సరైన వేతనం అందక రైతుల ఇబ్బందులు

సత్తుపల్లిటౌన్, జూలై 27: వ్యవసాయ కూలీ పనులు రోజుకురోజుకు తగ్గుతున్న తరుణంలో ఉన్న పనికి సరైన వేతనం అందక పేదలు, వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం సత్తుపల్లిలోని మదర్‌థెరిస్సా స్కూల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. మోరంపూడి పాండురంగారావు, రావుల రాజబాబు, సుదర్శన్, గొల్లముడి శ్రీనివాసరావు, రమణ, ప్రకాశ్, జాజిరి జ్యోతి, ఝాన్సీకుమారి, కవిత పాల్గొన్నారు.

లింక్ కెనాల్ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

సీతారామ ఎన్ఎస్‌పీ ప్రాజెక్టుల పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వైరాటౌన్, జూలై 27: సీతారామ, ఎన్ఎస్‌పీ ప్రాజెక్టుల లింకు కెనాల్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్‌ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు రూ.70కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు అని ఆయన తెలిపారు. పనులు ఆగకూడదని లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదలశాఖ ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జక్కంపుడికి మంత్రి తుమ్మల నివాళి..

సత్తుపల్లి, జూలై 27 : విగతజీవిగా పడి ఉన్న తన ఆప్త మిత్రుడి పార్థివదేహాన్ని చూసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుపెట్టారు. బిల్లుపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు జక్కంపుడి కృష్ణమూర్తి శనివారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశంలో ఉన్నప్పటికీ హుటాహుటినా బిల్లుపాడు చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే సండ్ర నివాళి

సత్తుపల్లి, జూలై 27 : తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, మువ్వా మురళీ, వీరభద్రరావు, సతీశ్, దీవెల బాబు, రామప్పరావు, ఉన్నారు.

స్కూల్‌గ్రేమ్స్ క్రీడల సన్నాహక సమావేశం

ఎర్రుపాలెం, జూలై 27: పాఠశాలల క్రీడల్లో భాగంగా ఖమ్మం జిల్లా డీఈవో సోమశేఖరశర్మ ఆదేశాల మేరకు శనివారం ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్రుపాలెంలో వ్యాయామ ఉపాధ్యాయులతో ఎంఈవో ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే పాఠశాలల క్రీడలు బాలబాలికలకు మండల స్థాయిలో ఆగస్టు నెలలో తేదీలు ఖరారు చేసుకొని, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజు, క్రీడల చేయూత సభ్యుడు దండెం సత్యనారాయణరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం జమలయ్య, ఎస్ సాంబశివారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, షేక్ అజీం, త్రిపుర, రవికుమార్, జహీరా పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, జూలై 27 : కొణిజర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతాకుమారి అధ్యక్షతన శనివారం మండల స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఫెడరేషన్ చైర్మన్, ఎంఈవో మోదుగు శ్యాంసన్, తనికెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంలు, నోడల్ ఆఫీసర్ అబ్రహం హాజరై ఇటీవల పదోన్నతులు పొందిన వ్యాయామ, విద్య ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల పాఠశాలల క్రీడలు టోర్నమెంట్ కం సెలక్షన్ పద్ధతిలో నిర్వహించాలని, ఆగస్టు నెల చివరివారం లోపు మండలస్థాయి ఆటలపోటీలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో నరసింహారావు, సక్రరామ్, శంకర్, నక్క వెంకటేశ్వర్లు, గుమ్మడెల్లి రాంబాబు, రవికుమార్, మార్తమ్మ, సీఆర్‌పీలు తిరుపతి రావు, పవన్‌కుమార్, నాగరాజు, పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

ఎర్రుపాలెం, జూలై 27: రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ మధుసూదనాయక్ అన్నారు. తొలుత జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు జేసీకు స్వాగతం పలికి శేషవస్త్రాలు బహూకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారంపై తహసీల్దార్ ఎం ఉషాశారదను వివరాలు అడిగి రికార్డులను పరిశీలించారు. ఆర్ఐలు రవి, రాజశేఖర్, సర్వేయర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంటలను పరిశీలించిన ఏవో

కొణిజర్ల, జూలై 27 : మండలంలోని తీగలబంజరలో రైతులు సాగు చేసిన పత్తిపంటలను ఏవో బాలాజీ శనివారం పరిశీలించారు. పత్తి 30 రోజుల నుంచి 40 రోజుల ఎదుగుదశలో ఉందని, కానీ అక్కడక్కడ పత్తి మొక్కలు చనిపోవడం, రసం పీల్చే పురుగు, పిండినల్లి గుర్తించామన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రాయల పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి

ఖమ్మం రూరల్, జూలై 27: దివంగత రాయల చంద్రశేఖర్ పోరాటపటిమ నేటి యువతరానికి స్ఫూర్తి దాయకమని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పాలేరు డివిజన్ సెక్రటరీ బందెల వెంకయ్య అన్నారు. శనివారం మండలంలోని మంగళగూడెం గ్రామంలో అక్కి వెంకన్న అధ్యక్షతన జరిగిన చంద్రశేఖర్ సంతాప సభలో మాట్లాడారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ చంద్రశేఖర్ జీవితం దాదాపుగా ఐదు దశాబ్దాలు విప్లవ జీవితం గడిపారన్నారు. అయన అనేక ఆటుపోట్లు ఎదుర్కోన్నారని, నిర్బంధాలు, బెదిరింపులను ఎదుర్కోని ధైర్యంగా నిలబడ్డారన్నారు. ఆదివారం రాయల సంతాప సభ ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో జరుగుతుందని, విప్లవ సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మలీదు నాగేశ్వరరావు, యడ్లపల్లి ఉపేందర్, నర్రా వెంకన్న, అక్కి నాగరాజు, పాలాది వెంకన్న, వీరన్న, వీరేష్ పాల్గొన్నారు.

నాసా సదస్సులో విన్‌ఫీల్డ్ డైరెక్టర్

పుల్లారావు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 27 : అమెరికాలోని న్యూయార్క్‌లో నాసా ది గ్లోబ్ ప్రోగ్రామ్ నిర్వహించిన సదస్సులో ఖమ్మం నగరానికి చెందిన విన్‌ఫీల్డ్ పాఠశాల డైరెక్టర్ గద్దె పుల్లారావు పాల్గొన్నారు. ఈ సదస్సులో 54దేశాల నుంచి 183 మంది సైంటిస్టులు, ట్రైనర్స్ పాల్గొనగా భారతదేశం నుంచి ఖమ్మంజిల్లా విన్‌ఫీల్డ్ పాఠశాల డైరెక్టర్ పుల్లారావుకు ఒక్కరికే అవకాశం దక్కింది. ఈ సదస్సులో పర్యావరణ డేటా సేకరణ-విశ్లేషణ, వాతావరణం అంచనా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చడం అంశాలపై నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పుల్లారావుకు పాఠశాల డైరెక్టర్స్ మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మధిరలో మెహందీ పోటీలు

మెహందీ వేడుకలో పాల్గొన్న విద్యార్థినులు

మధిర, జూలై 27: స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాలలో శనివారం మెహందీ పోటీలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ వై అనిల్‌కుమార్‌నెహ్రూ మాట్లాడుతూ మెహందీ అనేది దక్షిణాసియాలో ప్రసిద్ధి చెందిన బాడీ ఆర్ట్ అన్నారు. శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, ఏవో టీ సాంబ, వైస్‌ప్రిన్సిపాల్ ఎం బుచ్చిబాబు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిటౌన్, జూలై 27 : మండలంలోని గౌరీగూడెం 33/11 కే.వీ. సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, సర్వరాయ, సిద్ధారం మెయిన్‌రోడ్డు, రాజీవ్‌నగర్ గ్రామాల్లో ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ సత్తుపల్లి పట్టణ ఏఈ శనివారం తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కాంట్రాక్టర్‌పై సీడీపీవో డీడబ్ల్యూవోకు ఫిర్యాదు

మధిర, జూలై 27: పట్టణంలోని ఎంప్లాయిస్‌కాలనీ, ముస్లింకాలనీల్లోని అంగన్‌వాడీ కేంద్రం-14లో పాడైపోయిన కోడిగుడ్లను సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై డీడబ్ల్యూవోకు ఫిర్యాదు చేసినట్లు మధిర ఐసీడీఎస్ సీడీపీవో శారదాశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న అంగన్‌వాడీ కేంద్రానికి కాంట్రాక్టర్ కోడిగుడ్లను సరఫరా చేయగా వాటిని 25వ తేదీన ఆ కేంద్ర పరిధిలో 23 మంది లబ్ధిదారులకు గుడ్లు అందించారని, వాటిలో కొన్ని గుడ్లు పాడైపోయినట్లు లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. గుడ్లు పాడైన విషయాన్ని తాము కూడా గుర్తించామన్నారు. కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని డీడబ్ల్యూవోకు నివేదిక తయారు చేసి పంపించినట్లు ఆమె వివరించారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బోనకల్లు, జూలై 27: ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సెంటర్‌లో ఆటో యూనియన్ నాయకులు ఆటోలతో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మంద యాదగిరి మాట్లాడుతూ అనారోగ్యంతో చనిపోతే రూ.5 లక్షలు, ప్రమాదంలో చనిపోతే రూ.10 లక్షలు ప్రభుత్వం ఉచిత బీమా పాలనీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యాశాఖకు నిధుల కోతపై ఎస్ఎఫ్ఐ నిరసన

ముదిగొండ, జూలై 27: రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో విద్యాశాఖకు నిధుల కోతపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ముదిగొండలో శనివారం స్థానిక కళాశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీగా నిర్వహించి మాట్లాడారు. గత బడ్జెట్‌లో విద్యాశాఖకు 7.6శాతం కేటాయించగా ప్రస్తుతం 7.3 శాతమే కేటాయించి కోత పెట్టారన్నారు. నాయకులు పొనుకుల సుధాకర్, బంక శ్రీ చరణ్, బొడ్డు అఖిల్, వినయ్, మధునాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిపై మంత్రి పొంగులేటి స్పష్టమైన ప్రకటన చేయాలి

తిరుమలాయపాలెం, జూలై 27: తిరుమలాయపాలెంలో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి కొనసాగింపుపై రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెంలో వంద పడకల ఆసుపత్రిని కొనసాగించాలని కోరుతూ శనివారం ఐదో రోజు అఖిలపక్షం నాయకులు రిలే నిరహారదీక్షలు కొనసాగించారు. ఈ నెల 29వ తేదిన పెద్ద ఎత్తున జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ, బీఎస్పీ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్ మాస్‌లైన్) నాయకులు కొండబాల కరుణాకర్, కొమ్ము పుల్లయ్య, ఎన్నబోయిన రమేష్, సోమనపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జూనియర్ న్యాయవాదులకు చట్టాలపై అవగాహన

సత్తుపల్లి, జూలై 27: సత్తుపల్లిలోని నాల్గోఅదనపు సెక్షన్స్ జడ్జీ కోర్టులో జూనియర్ న్యాయవాదులకు ఆదివారం చట్టాలపై అవగాహన కల్పించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాస్ సివిల్ దావాలు, కోర్టు ఫీజులు, క్రిమినల్ కొత్త చట్టాలు, పాత చట్టాలు, దాని అమలు విధానంపై క్లుప్తంగా న్యాయవాదులకు వివరించారు. సీనియర్ సివిల్ జడ్జీ షేక్ మీరాఖాసీంసాహేబ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ లావన్య, ఏవో రవి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

చింతకాని, జూలై 27: మండలంలోని బస్వాపురం గ్రామ శివార్లలో ఓ మామిడి తోట లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పక్కా స మాచారంతో ఎస్సై షేక్ నాగుల్‌మీరా ఆధ్వర్యం లో శనివారం పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఐదుగురిపై కేసు లు నమోదు చేశారు. ఇద్దరు పట్టుబడగా, ముగ్గ రు పరారయ్యారు. వారి నుంచి రూ.9వేలు, 2 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చే సుకోని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

గుండెపోటుతో ఏఎస్సై మృతి

సత్తుపల్లి, జూలై 27: కల్లూరు పట్టణానికి చెందిన అంబేద్కర్ గ్రామ నివాసి ఉబ్బన శ్రీనివాసరావు(55) కొత్తగూడెం జిల్లా చం ద్రుగొండ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విధి నిర్వహణలో ఉండ గా గుండెపోటు రావడంతో మృతి చెందారు. శ్రీనివాసరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పాపటపల్లి ఆలయంలో చోరీ

రఘునాథపాలెం, జూలై 27: మండలంలో ని పాపటపల్లి గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయంలోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు హుండీని ఎత్తుకెళ్లారు. హుండీలోని నగదును దొంగిలించి బుగ్గవాగు వద్ద ఖాళీ హుండీని వదిలివేసి వెళ్లినట్లు ఆలయ బాధ్యులు గుర్తించారు. హుండీలో సుమారు రూ.40 వేల వరకు ఉండవచ్చని ఆలయ అధికారులు తెలిపారు.

ఐటీబీపీ జవాన్ కుటుంబానికి ఆర్థికసాయం

కారేపల్లి, జూలై 27: ఇండోటిబెట్ బోర్డర్ పోలీస్‌కు చెందిన తేజావత్ బాలాజీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కుటుంబానికి ఐటీబీపీ 2007బ్యాచ్, తెలుగు మిత్రులు కలిసి రూ.1.20 లక్షల ఆర్థికసాయాన్ని ఐటీబీటీ అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ హలవత్ నాగేశ్వరరావు, హెడ్‌కానిస్టేబుల్, కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం జవాన్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఐటీబీపీ జవాన్లు కిషన్, సతీశ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పెనుబల్లి, జూలై 27 : మండలంలోని పెనుబల్లి బీసీకాలనీకి చెందిన ఓ వ్యక్తి శనివారం రాత్రి ఆత్మహత్యాయత్నం చేశాడు. పెనుబల్లి బీసీకాలనీకి చెందిన అజ్మీర శివ అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో పెనుబల్లి బైపాస్‌లోని మామిడితోటలో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఫోన్ చేసి కుటుంబసభ్యులకు తెలపడంతో వెంటనే పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మృతుడి కుటుంబానికి వితరణ

కారేపల్లి, జూలై 27: మండలంలోని బీక్యాతండాకు చెందిన మృతుడు దరావత్ ప్రశాంత్ కుటుంబానికి సేవాఫౌండేషన్ అధినేత డాక్టర గుగులోతు శంకర్‌నాయక్ క్వింటా బియ్యాన్ని శనివారం అందజేశారు.

డీఈవో కార్యాలయంలో ఉత్తీర్ణత ధ్రువపత్రాలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 27 : డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల ఉత్తీర్ణతా ధ్రువపత్రాలు డీఈవో కార్యాలయంలో అందుబాటులో ఉన్నట్లు డీఈవో సోమశేఖరశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డు జిరాక్స్, హాల్‌టిక్కెట్లతో వచ్చి సర్టిఫికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు.

మధిర తహసీల్దార్‌గా రాంబాబు

మధిర, జూలై 27: జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మధిర తహసీల్దార్‌గా రాంబాబు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న వీ వెంకటేశ్వర్లు కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. కొణిజర్ల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు మధిర తహసీల్దార్ బదిలీపై వచ్చారు.

సత్తుపల్లి బస్టాండ్‌లో ఔట్‌పోస్టు ప్రారం